జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ
డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో
వీక్షించండి
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి వాటిని జాతీయ వార్త తెలుగు దినపత్రికలో ప్రచురిస్తాం.. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్తాం.
ఎడిటర్: చౌదరి, 9963063761

బుధవారం | 30-09-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 797 పేజీలు: 4 వెల: రూ.7

# ఆదిత్యాలయానికి.. మహార్దశ



* ఆలయ అభివృద్ధికి రూ.55.74 కోట్లు
* స్వదేశ్ దర్శన్ 2.0 కింద నిధుల మంజూరు
* వెల్లడించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
* కేంద్ర పర్యాటక మంత్రికి కృతజ్ఞతలు

శ్రీకాకుళం, సెప్టెంబర్ 29 (వార్త): అరసవల్లి సూర్యనారాయణ స్వామివారి దేవస్థానం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద రూ.55.74 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. అరసవల్లి కేవలం ఆలయం మాత్రమే కాదని.. శ్రీకాకుళం ఆధ్యాత్మికత, సంస్కృతి, చరిత్రకు ప్రతీక అని పేర్కొన్నారు. అరసవల్లిని ప్రముఖ ఆధ్యాత్మిక-పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఓ ప్రణాళికా బద్ధంగా అమలుచేసుకుంటూ వెళ్తున్నామని తెలిపారు. మంజూరైన నిధులతో భక్తులకు మెరుగైన మౌలిక వసతులు, పర్యాటక సౌకర్యాలు, కనెక్టివిటీతో పాటు అరసవల్లి సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సహకరించిన కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు జిల్లా ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో అరసవల్లికి దేశవ్యాప్తంగా భక్తులు, పర్యాటకుల రాక మరింత పెరిగే అవకాశం ఉందని, అరసవల్లిని ప్రముఖ ఆధ్యాత్మిక-పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారంతో ముందుకు సాగుతామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో, మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్ తదితరుల సహకారంతో అరసవల్లి ఆలయం మరింత అభివృద్ధి చెందేందుకు స్పష్టమైన కార్యాచరణతో వెళ్తున్నామని అన్నారు. ప్రధాన ఉత్సవం రథసప్తమి వేడుకలను ప్రతీ ఏటా ఘనంగా నిర్వహించామని, లక్షలాది మంది భక్తులు అరసవల్లిని సందర్శించారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో, సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల సహకారంతో జిల్లాలో అభివృద్ధి దిశగా బలమైన అడుగులు వేస్తున్నామని స్పష్టం చేశారు.

## 1,2 తేదీల్లో ఆదిత్యుని తాకనున్న సూర్యకిరణాలు

అరసవల్లిలోని సూర్యనారాయణ స్వామి వారి మూలవిరాట్‌ను అక్టోబర్ 1, 2 తేదీల్లో సూర్యకిరణాలు తాకనున్నాయి. ఉదయం 6 గంటల నుండి 6:20 నిమిషాల మధ్యలో సూర్యకిరణాలు తాకే అవకాశం ఉందని ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ, కార్యనిర్వహణాధికారి కె.ఎన్.వి.డి.వి. ప్రసాద్ తెలిపారు.



# నిజాయితీ, అంకితభావంతో పనిచేయండి




* పోలీసుల సేవలు అభినందనీయం, స్ఫూర్తిదాయకం * రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు * పోలీస్ పాసింగ్ పెరేడ్‌లో మంత్రి * గౌరవ వందనాన్ని స్వీకరించిన అచ్చెన్నాయుడు, కలెక్టర్, ఎస్పీలు * ఆకట్టుకున్న మార్చ్‌పాస్ట్ * శిక్షణ సిబ్బందికి ప్రశంసా పత్రాలు పంపిణీ

శ్రీకాకుళం, సెప్టెంబర్ 29 (వార్త): నూతనంగా ఎంపికైన పోలీసు కానిస్టేబుళ్లు రాజ్యాంగానికి విధేయులుగా ఉంటూ నిజాయితీ, నిష్పక్షపాతంగా, ప్రజల హక్కులను గౌరవిస్తూ సమాజానికి అంకితభావంతో సేవలు అందించాలని రాష్ట్ర వ్యవసాయ, మత్స్య, సహకార శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం జిల్లా తండేవలసలోని జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో 142 మంది సివిల్ పోలీస్ కానిస్టేబుళ్ల (6వ బ్యాచ్) ప్రాథమిక శిక్షణ ముగింపు సందర్భంగా మంగళవారం ఘనంగా నిర్వహించిన పాసింగ్ అవుట్ పరేడ్ (దీక్షాంత్ పరేడ్) కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వందేమాతర గీతాలాపనతో ప్రారంభమైన ఈ వేడుకలో మంత్రి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కే.వి. మహేశ్వరరెడ్డిలతో కలిసి కవాతును పరిశీలించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన కానిస్టేబుళ్లు చట్టసమ్మతంగా విధులను నిర్వర్తిస్తామని ప్రమాణ స్వీకారం చేశారు. పరేడ్ కమాండర్ చింతపల్లి నాగేశ్వరరావు నేతృత్వంలో ఐదు కంటింజెంట్లు నిర్వహించిన మార్చ్ పాస్ట్ ఎంతగానో ఆకట్టుకుంది. శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కోల దుర్గారావు, కోట గౌతమ్, జరుగు ఆంజనేయులు, కోల కొత్త ప్రసాద్‌లతో పాటు శిక్షణ సిబ్బందికి మంత్రి ప్రశంసా పత్రాలు, ట్రోఫీలను అందజేశారు. అనంతరం మంత్రి కింజరాపు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న మహిళా భద్రత (మహిళలపై నేరాల నియంత్రణ), మాదకద్రవ్యాల (డ్రగ్స్) నిరోధం, రహదారి భద్రత (రోడ్ సేఫ్టీ) అంశాలలో పోలీసులు క్రియాశీలక పాత్ర పోషించాలని నిర్దేశించారు. ఇటీవలి తుఫాన్ సమయాల్లో శ్రీకాకుళం జిల్లాలోని మూడు నదుల వరద ముంపు వేళల్లో బాధితుల తరలింపు, సహాయక చర్యల్లో పోలీస్ డిపార్ట్‌మెంట్ అందించిన సేవలు అద్భుతమని కొనియాడారు. శిక్షణ అనేది ఇక్కడితో ముగిసిపోదని, మారుతున్న నేరాల శైలికి అనుగుణంగా నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ యూనిఫాం గౌరవాన్ని, ప్రభుత్వం, దేశ కీర్తిని పెంచాలని ఆకాంక్షించారు.

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో ప్రజలతో నేరుగా నిరంతరం సంబంధం కలిగి ఉండేది కానిస్టేబుళ్లేనని, ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న మహిళా భద్రత, మాదకద్రవ్యాల నిరోధం, రహదారి భద్రత అంశాలలో క్రియాశీలక పాత్ర పోషించాలని నిర్దేశించారు.

జిల్లా ఎస్పీ కే.వి. మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ... 9 నెలల పాటు సాగిన కఠిన శిక్షణను 142 మంది క్యాడెట్లు విజయవంతంగా పూర్తి చేయడం అభినందనీయమన్నారు. ఉన్నత విద్యార్హతలు కలిగిన ఈ బ్యాచ్ సభ్యులు సిసిటిఎన్ఎస్, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి విచారణలో రాణించాలని, బాధితుల సమస్యలను ఓపికగా విని న్యాయం చేయాలని సూచించారు. ఐదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత రిక్రూట్‌మెంట్ చేపట్టి, వసతుల కల్పనకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కాగా, కృష్ణా, రాజమండ్రి జిల్లాలకు చెందిన ఈ 142 మంది క్యాడెట్లలో 17 మంది పీజీ, 100 మంది బి.టెక్, బి.ఎస్సీ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఉన్నత విద్యార్హతలు కలిగిన వారు ఉన్నారని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, గౌతు శిరీష, ఎన్.ఈశ్వరరావు, డిపిటిసి ప్రిన్సిపాల్ పి. శ్రీనివాసరావు, ఇతర పోలీసు అధికారులు, కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# పలాస రైల్వేస్టేషన్‌లో 11 కిలోల గంజాయి స్వాధీనం

- రెండు బ్యాక్‌ప్యాక్ బ్యాగుల్లో 7 ప్యాకెట్లు
- మహిళ అరెస్ట్
- ఆర్పీఎఫ్, జీఆర్పీ సంయుక్త తనిఖీల్లో

పట్టుబడిన మాదకద్రవ్యం



**పలాస, సెప్టెంబరు 29 (వార్త):** పలాస రైల్వే స్టేషన్‌లో మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు నిర్వహించిన తనిఖీల్లో భారీగా గంజాయి పట్టుబడింది. ఆర్పీఎఫ్, జీఆర్పీ సిబ్బంది సంయుక్తంగా చేపట్టిన తనిఖీల్లో 11 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఓ మహిళను అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. పలాస రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫాం నంబర్-2 ఉత్తరం వైపు రెండు బ్యాక్‌ప్యాక్ బ్యాగులతో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఓ మహిళపై పోలీసులు దృష్టి సారించారు. ఆమెను అదుపులోకి తీసుకుని బ్యాగులను తనిఖీ చేయగా.. అందులో ఏడు ప్యాకెట్లలో 11 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. దీంతో గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితురాలిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పట్టుబడిన మహిళను పశ్చిమ బెంగాల్‌లోని పుర్బా బర్ధమాన్ జిల్లాకు చెందిన నౌబహర్‌బీబీ షేక్ గా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై పలాస ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్‌లో రైల్వే ఎస్ఐ డి.శ్రీనివాసరావు కేసు నమోదు చేశారు. నిందితురాలిని అరెస్ట్ చేసి, తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం న్యాయస్థానం ఎదుట హాజరుపరిచారు. రైల్వే స్టేషన్ వంటి రద్దీ ప్రాంతాలను మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు వినియోగించే అవకాశాల నేపథ్యంలో పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. అనుమానాస్పదంగా ప్రయాణించే వ్యక్తులు, బ్యాగులు, పార్సిళ్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఘటనలో సంయుక్త తనిఖీల ద్వారా గంజాయి పట్టుబడటం రైల్వే మార్గంలో అక్రమ రవాణాపై నిఘా కొనసాగుతున్నదనడానికి నిదర్శనంగా నిలిచింది. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగానికి దూరంగా ఉండాలని పోలీసులు రైల్వే ప్రయాణికులకు సూచించారు. స్టేషన్‌లో అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా బ్యాగులు కనిపించినప్పుడు వాటిని స్వయంగా పరిశీలించకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రయాణికుల భద్రతతోపాటు మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## బహడపల్లిలో ప్రశాంతంగా ఎస్ఎంసీ ఎన్నికలు



**మందస, సెప్టెంబరు 29(వార్త):** మందస మండలంలోని బహడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎంసీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎస్ఎంసీ చైర్మన్ గా కర్రి దూర్వాసులు, వైస్ చైర్మన్ గా పసుపురెడ్డి రాజేశ్వరిని ఎన్నుకున్నారు. సభ్యులుగా 15 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డోల కేశవరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు సాలిన ఉమాపతి, ఉపాధ్యక్షుడు కర్రి తాతారావు, క్యాషియర్ కేశవరావు, మాజీ ఎంపీటీసీ సాలిన పార్వతీ మాధవరావు, గ్రామ పెద్దలు శాలిని, జానకిరాం, మాజీ సర్పంచ్ సార సత్యం, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ కరగాని వల్లభ రావు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంబుగాం ఆదర్శ పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్‌గా గుసిరి వనిత



**మందస, సెప్టెంబరు 29(వార్త):** మందస మండలంలోని అంబుగాం ఆదర్శ పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ గా గుసిరి వనిత ఎన్నికయ్యారు. పాఠశాల ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయుడు గున్న రమేష్ అధ్యక్షతన పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఎన్నికల్లో 12మంది కమిటీ సభ్యులతో పాటు వైస్ చైర్మన్‌గా గంగిట్ల పాపారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దాసరి ఈశ్వరరావు, జి. సాయమ్మ, ఎన్.జీవితలతో పాటు గ్రామపెద్దలు బత్తిన తారకేశ్వరరావు, మజ్జి భాస్కరరావు, సాలిన రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మెట్టవలస ప్రాథమిక పాఠశాల చైర్మన్‌గా ధనలక్ష్మి



**జి.సిగడాం, సెప్టెంబరు 29 (వార్త):** మెట్టవలస గ్రామంలోని స్థానిక ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జరిగిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల్లో కూటమి టిడిపి పార్టీ అభ్యర్థి లాభాన ధనలక్ష్మి, వైస్ చైర్మెన్ గా పైల యశోధ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ గా ఎన్నుకున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కామోజుల సీతారాం, బెవర విజయలక్ష్మీ, సీతారాం, జగన్నాధరావు బలపరిచిన ధనలక్ష్మి,యశోదలు విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నుకున్నారు. వీరికి ఉపాద్యాయులు, గ్రామ పెద్దలు,యువత, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## మందసలో ప్రశాంతంగా ఎస్ఎంసీ ఎన్నికలు



**మందస, సెప్టెంబరు 29(వార్త):** మందస పట్టణంలోని పలు పాఠశాలలో ఎస్ఎంసీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారు. శ్రీరాజాశ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఛైర్మన్ గా సురేష్ కుమార్ రథో, వైస్ ఛైర్మన్ గా దానేటి పుష్పలత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంపీపీ తెలుగు స్కూల్ లో ఛైర్మన్ గా రేగి శారద, వైఎస్ ఛైర్మన్ గా టి.శివశంకర్, ఎంపీపీ బీసీ స్కూల్ కు డొంబురు, మాడగుల కళ్యాణి, ఎంపీపీ ఒడియా స్కూల్ కు బెహరా మీనా, మాధురిపాయికోలు ఛైర్మన్, వైస్ ఛైర్మన్లుగా ఎన్నికయ్యారు. డుంకురు తిరుపతిరావు, రాజాన మహేశ్, తలగాన క్రిష్ణ, డుంకురు శ్రీను, బొడ్డపాటి సాయిదీపక్ తదితరులు ఎన్నికలు ఏకగ్రీవంగా, ప్రశాంతంగా జరగడానికి సహకరించారు.

## బీజేపీ ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ దివస్

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 29 (వార్త):** సేవ సంకల్ప్ దివస్ ప్రోగ్రామ్ లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం అడ్వకేట్ బీజేపీ యువ నాయకుడు గుడిసా తరుణ్ రాజ్, మంగి లక్ష్మి ల ఆధ్వర్యం లో నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కార్యకర్తలు బాబు రావు, సురేష్ , సడి రాజేశ్వరి , తదితర బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. పోరాటయోధుడు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



# మంత్రి, కలెక్టర్ దృష్టికి గిరిజనుల సమస్యలు

- ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చొరవ



**పాతపట్నం, సెప్టెంబరు 29 (వార్త):** సీతంపేట సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) కార్యాలయంలో నిర్వహించిన 78వ పాలకవర్గ సమావేశంలో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొని నియోజకవర్గ పరిధిలోని గిరిజన ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యలను రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఐటీడీఏ పీఓ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తూరు మండలం అబలాసింగి గ్రామంలో విద్యార్థుల సౌకర్యార్థం నూతన పాఠశాల భవనాన్ని మంజూరు చేయాలని కోరారు. పాతపట్నం, మెళియాపుట్టి, హిరమండలం, ఎల్.ఎన్.పేట మండలాల గిరిజనులు తమ సమస్యలను విన్నవించుకోవడానికి సీతంపేట ఐటీడీఏకు రాకపోకలు సాగించేందుకు వీలుగా ప్రత్యేక బస్సు సదుపాయం కల్పించాలన్నారు. మెట్టూరు గ్రామం నుండి లబ్బ గ్రామం వరకు దెబ్బతిన్న రహదారిని పునర్నిర్మించి రాకపోకల ఇబ్బందులను తొలగించాలని, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, విద్యా మెరుగుదల, రవాణా సౌకర్యాల కల్పన మరియు ప్రభుత్వ సేవలు ప్రజలకు వేగంగా అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే గోవిందరావు విజ్ఞప్తి చేశారు.

# పల్లిసారథి పాఠశాల చైర్‌పర్సన్‌గా విమలకుమారి




**మందస, సెప్టెంబరు 29(వార్త):** పల్లిసారధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ఎస్ఎంసీ కన్వీనర్, ప్రధానోపాధ్యాయుడు యవ్వారి కాంతారావు ఆధ్వర్యంలో ప్రశాంత వాతావరణంలో జరిగాయి. వజ్రపుకొత్తూరు మండలంలోని పల్లిసారధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలకు మండల అభివృద్ధి అధికారి నడిమింటి రమేష్ నాయుడు పరిశీలకునిగా ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి తగిన మార్గదర్శకత్వం వహించారు. ఎన్నికలలో పోతనపల్లి విమల కుమారి, చైర్ పర్సన్ గా, ఉప్పరపల్లి రవికుమార్ వైస్ చైర్మన్ గా, బి.జ్యోతి, ఆర్.శివకృష్ణ , కె.పావని, బి.జయలక్ష్మి, కె.లక్ష్మి, ఇ.లక్ష్మి, పి.భాగ్యలక్ష్మి, పి.పుష్పలత, వి.సౌందర్య, పి.రాధిక ఎస్ఎంసీ సభ్యులుగా, కోఆప్షన్ సభ్యులుగా పోతనపల్లి షణ్ముఖరావు, గుంట కోదండరావులు ఎన్నికయ్యారు. కార్యక్రమం నిర్వహణలో పాఠశాల ఉపాధ్యాయులు కె.మాధవరావు, ఎస్.పాపారావు, ఎం.హరనాథ్, ఎన్.విష్ణుమూర్తి, ఉపాధ్యాయేతర సిబ్బంది ఎస్.సీతమ్మ, కె.నాగభూషణ్, టి.శివాజీలు సహకరించారు. ఎన్నిక అనంతరం ఎస్ఎంసీ కమిటీచే పాఠశాల అభివృద్ధికి అనగా నమోదు పెంపొందించడంలో బాలిక విద్యను అభివృద్ధి పరచడంలో పిల్లల రోజు వారీ హాజరు పెంచడంలో డ్రాప్ అవుట్ లేకుండా చేయడంలో ప్రభుత్వం సూచించిన వివిధ పాఠశాల కార్యక్రమాలను అమలుపరచడంలో తమ వంతుగా కృషి చేస్తామని ప్రధానోపాధ్యాయుడు కాంతారావు ప్రమాణ స్వీకారం చేయించారు.

# ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

విద్యార్థుల క్రీడా ప్రతిభను వెలికితీయడంలో చంద్రశేఖరరావు సేవలు అభినందనీయం

**పలాస, సెప్టెంబరు 29 (వార్త):** ఆల్ ఇండియా ఆదివాసీ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో పలాస మండలం బ్రాహ్మణతర్లలో ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్న ఎస్. చంద్రశేఖరరావును మంగళవారం ఘనంగా సన్మానించారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించడంతో పాటు శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఆయన చేస్తున్న కృషిని సమాఖ్య సభ్యులు కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ వ్యాయామ విద్యకు ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించడం అభినందనీయమన్నారు.

పాఠ్యాంశాలతో పాటు శారీరక విద్య కూడా విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. చంద్రశేఖరరావు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా లభించిన గౌరవం మరింత మంది ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని తెలిపారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. జగన్నాయకులు, జిల్లా సంయుక్త కార్యాచరణ సమితి అధ్యక్షులు రాంబాబు, జిల్లా ఆదివాసీ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు ఈశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్. మోహన్‌రావు, ఎస్. రామారావు, మండల కోశాధికారి లోకేశ్వరరావు, జె. రామారావు, ఎస్. చిన్నబాబు, ఎస్. ప్రభాకర్‌రావు, వసతిగృహాల పర్యవేక్షకులు సునీత, భాస్కర్‌రావుతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



## టీడీపీ నాయకుల ఒత్తిడితో పొత్తంగి విద్యాకమిటీ ఎన్నిక వాయిదా



**మందస, సెప్టెంబరు 29(వార్త):** మందస మండలంలోని పొత్తంగి గ్రామంలో మండల పరిషత్ ఎలిమెంటరీ స్కూల్ విద్యాకమిటి ఎన్నికను తెలుగుదేశం పార్టీ నాయకుల ఒత్తిడితో వాయిదా వేశారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మందస మండల అధ్యక్షుడు దల్లి జానకిరావురెడ్డి ఆరోపించారు. మందసలో ఆయన మంగళవారం మాట్లుడుతూ విద్యా కమిటీ ఎన్నిక నిర్వహిస్తూ మధ్యలో అధికార టీడీపీ నాయకులు ఒత్తిడి మేరకు అర్థాంతంగా వాయిదా వేయడం ప్రజాస్వామ్యంను ఖూనీ చేయడమేనని ధ్వజమెత్తారు. అధికార పార్టీ నాయకులు ఒత్తిడికి తలొగ్గిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడుకు జిల్లా అధికారులకు వైఎస్సార్ సీపీ డిజటల్ బుక్ లో ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు 1వ తరగతి నుండి కమిటీ సభ్యుల ఎంపిక జరగగా వైఎస్సార్ సీపీ బలపరిచిన అభ్యర్థికి 18, టీడీపీ బలపరిచిన అభ్యర్థికి 9 వచ్చాయని, వీరిలో ఒకరు ఎవరికీ వేయలేదన్నారు. రెండవ సభ్యునకు ఎన్నిక జరగగా ముగ్గురు అభ్యర్థులు పోటీలో ఉండగా, ఓటింగ్ కూడ నిర్వహించడం జరిగిందని, ఈ ఫలితం కూడ తమకు అనుకూలంగా రాదని భావించి ఈ ఎన్నిక తమకు అవసరంలేదని అక్కడ ఉన్న పంచాయతీ టీడీపీ కార్యకర్తలు, ప్రధానోపాధ్యాయునితో మాట్లాడి బయటకు వెళ్లడంతో ప్రధానోపాధ్యాయుడు ఎన్నిక ప్రక్రియ నిలుపుదల చేశారని ఆరోపించారు. విద్యార్థుల తల్లి దండ్రులను చాలా సమయం పాఠశాలలో ఉంచి ఈ ఎన్నిక వాయిదా వేస్తున్నట్టు ప్రకటించడం జరిగిందన్నారు. సజావుగా, సామరస్యంగా జరుగుతున్న విద్యాకమిటి ఎన్నికను టీడీపీ నాయకులు ఒత్తిడికి తలొగ్గి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన ప్రధానోపాధ్యాయునిపై జిల్లా అధికారులకు, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ డిజటల్ బుక్ లో ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ రోజు కాకపోయిన భవిష్యత్ లో సమాధానం చెప్పే పరిస్థితి తప్పక తీసుకువస్తామన్నారు.

## పంట పొలాల పరిశీలన



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 29 (వార్త):** ఇటీవల సంభవించిన తుఫాను, భారీ వర్షాలు వరదల కారణంగా దెబ్బతిన్న తులసిగం, ఇన్నిస్ పేట పంటలను పరిశీలించేందుకు ఇచ్ఛాపురం మండలంలో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, ఆత్మ పి డి జగన్మోహన్, కృషి విజ్ఞాన కేంద్రం హెడ్ సైంటిస్ట్ భాగ్యలక్ష్మి, సైంటిస్ట్ ఉదయ్ బాబు, మండల వ్యవసాయ అధికారి అజయ్ కుమార్, సునీత, సోనియా రైతులు పాల్గొన్నారు. బృందం వరదలు, భారీ వర్షాల ప్రభావానికి గురైన వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పంట పరిస్థితిని రైతులతో చర్చించింది. ముంపునకు గురైన, ప్రస్తుతం టిల్లరింగ్ దశలో ఉన్న వరి పంటలకు పంట పరిస్థితిని బట్టి పొటాష్, యూరియా బూస్టర్ డోస్‌ను సిఫారసు మేరకు అందించాలని రైతులకు సూచించారు. నీరు పూర్తిగా తొలగిన అనంతరం తగిన సమయంలో ఎరువులను వినియోగించడం ద్వారా పంట పునరుద్ధరణకు సహాయపడుతుందని వివరించారు.అదేవిధంగా, పంట నష్టాన్ని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం క్షేత్రస్థాయిలో అంచనా వేసి, అర్హత కలిగిన రైతులకు నిబంధనల మేరకు అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని రైతులకు భరోసా ఇచ్చారు.

## జలుమూరులో ఎస్ఎంసీ ఎన్నికలు

- శ్రీముఖలింగం జడ్పీ ఉన్నత పాఠశాలలో నిలిచిన ఎన్నిక
- ఎన్నికల నిర్వహణపై తల్లిదండ్రుల ఆరోపణలు.. అధికారుల దృష్టి

**జలుమూరు, సెప్టెంబరు 29 (వార్త):** జలుమూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికల ప్రక్రియ మంగళవారం నిర్వహించారు. మండలంలోని మొత్తం 81 పాఠశాలలకు గాను 80 పాఠశాలల్లో ఎన్నికలు పూర్తయినట్లు ఎంఈఓలు బమ్మిడి మాధవరావు, ఎం.వి.ఆర్.ఎస్. ప్రసాదరావు తెలిపారు. ఆయా పాఠశాలల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని పేర్కొన్నారు. అయితే శ్రీముఖలింగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసీ ఎన్నికల ప్రక్రియ పూర్తి కాలేదు. ఈ పాఠశాలలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో ఎన్నికలు నిలిచిపోయినట్లు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు తెలిపారు. తమ వాదన ప్రకారం.. ఎన్నికల సమయంలో అధికార పార్టీకి చెందిన నాయకులు ఒత్తిడి చేయడంతో ఎన్నికలు రద్దు చేయబడింది .అధికారా పార్టీ తొలుత ప్రతిపాదించిన అభ్యర్థి ఎన్నికల నుంచి తప్పుకున్నారని, అనంతరం మరో అభ్యర్థిని ప్రతిపాదించినప్పటికీ ఆయన కూడా వెనక్కి తగ్గారని అంతటితో పాలక పార్టీ నాయకులు ఎన్నికలు కి వస్తున్న కొంతమంది తల్లిదండ్రులునీ పాఠశాల లోనికి రానివ్వకుండా పక్కానే వున్నా రామలయం దగ్గరానుండి వెన్నాకి పంపారు మరియు ఎన్నికలకు హాజరైన 103 మంది విద్యార్థుల తల్లిదండ్రుల్లో కొంతమందిని బయటకు తరిమేసరు మరియు ప్రధానోపాధ్యాయుడు వెల్లనిచారు ధినితో హాజరు సంఖ్య 88 కి తగ్గిందని వారు పేర్కొన్నారు. దీంతో అవసరమైన కోరం లేకపోవడంతో ఎన్నికల ప్రక్రియను నిలిపివేశారని 88 మంది తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై కూడా పాలక పార్టీ ఒత్తిడి తెచ్చినట్లు మరియు ప్రధానోపాధ్యాయుడు వల్లా వోత్తిడికి లోనుఅయి ఎన్నికలు నిలుపుధాల చేసారు అని వారు పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు వాస్తవ పరిస్థితులను పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలీ అని తల్లిదండ్రులు కోరారు. మండలంలోని మిగిలిన 80 పాఠశాలల్లో ఎస్ఎంసీ ఎన్నికలు పూర్తికావడంతో ఆయా కమిటీల ఏర్పాటుకు మార్గం సుగమమైందని అధికారులు తెలిపారు. శ్రీముఖలింగం పాఠశాలలో చోటుచేసుకున్న పరిణామాలపై అధికారులు దృష్టి సారించి, ఎన్నికల ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవలి అని గ్రామ ప్రజలు కోరుతున్నారు. అయితే అధికారులు, ఉపాధ్యాయులు అధికారా పార్టీ వోత్తిడికి లోనుఅయి వారి కొమ్ముకాసారు అని గ్రామప్రజలు చెబుతున్నారు. అధికారా పార్టీ నాయకుల దురుసు వాయికారి వాలనే ఎన్నికలు వాయిదా వేయబడింది అని తల్లిదండ్రులు వాపోతున్నారు. అయితే కోరం కు సరిపడ తల్లిదండ్రులు ఎన్నికల కు హాజారు అయినట్టు వరు అంతా రిజిస్టర్‌లో సంతకం చెసారు అని అలగే వల్లాని కనిసం ఓకా గది లో కుడా కుర్చోనివాలెధు అని బయాటా నీలబెట్టినాట్టు తల్లిదండ్రులు చెపుతున్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# ఎమ్మెల్యే శిరీష నాయకత్వంలో కూటమి శ్రేణుల విజయం

**- వజ్రపుకొత్తూరులో ఏకగ్రీవంగా పాఠశాల యాజమాన్య కమిటీల ఎన్నిక**

**- విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలి**



**పలాస, సెప్టెంబరు 29 (వార్త):** వజ్రపుకొత్తూరు మండలంలో పాఠశాల యాజమాన్య కమిటీల ఎన్నికలు ఏకగ్రీవంగా పూర్తయ్యాయి. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష నాయకత్వంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, తల్లిదండ్రుల సమన్వయంతో ఎన్నికల ప్రక్రియ సజావుగా మంగళవారం నిర్వహించారు. వజ్రపుకొత్తూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలతో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సభ్యుల ఏకాభిప్రాయంతో నూతన కమిటీలను ఎన్నుకున్నారు. వజ్రపుకొత్తూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్‌గా కొత్తూర్తి శేషగిరిరావు, ఉపాధ్యక్షురాలిగా అడ్ల భవానీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్‌గా పిట్ట రమణమ్మ, ఉపాధ్యక్షురాలిగా నువ్వలరేవుకు చెందిన డాలిమా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాఠశాల యాజమాన్య కమిటీల ఎన్నికలు ఎలాంటి విభేదాలకు తావులేకుండా ఏకగ్రీవంగా జరగడం విద్యార్థుల ప్రయోజనాల పరంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పాఠశాలల అభివృద్ధి కేవలం ప్రభుత్వ బాధ్యతకే పరిమితం కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కమిటీ సభ్యుల సమష్టి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని ఈ ఎన్నికలు మరోసారి స్పష్టం చేశాయి. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతో పాటు పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన బాధ్యత నూతన కమిటీలపై ఉంది.

పాఠశాల పరిసరాల పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యార్థులకు అవసరమైన ఇతర సౌకర్యాలు, తరగతి గదుల నిర్వహణ, విద్యా ప్రమాణాల పెంపు వంటి అంశాలపై కమిటీలు నిరంతరం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. విద్యార్థుల హాజరు, అభ్యసన పురోగతిపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపడంతో పాటు ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకోవడం ద్వారా విద్యా ఫలితాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటుందని వారు తెలిపారు. పాఠశాల యాజమాన్య కమిటీలు పాఠశాల అవసరాలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో వారధిగా వ్యవహరించాలని, ప్రభుత్వ పథకాలు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు సక్రమంగా అమలవుతున్నాయా లేదా అనే అంశాలను పరిశీలిస్తూ పాఠశాల అభివృద్ధికి అవసరమైన సూచనలు చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో నూతనంగా ఎన్నికైన కమిటీలు బాధ్యతాయుతంగా పనిచేస్తే పాఠశాలల సమగ్ర అభివృద్ధికి మరింత బలం చేకూరనుంది. ఎన్నికల అనంతరం వజ్రపుకొత్తూరు, నువ్వలరేవు గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు నూతనంగా ఎన్నికైన చైర్మన్లు, ఉపాధ్యక్షులకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పాఠశాలల అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆకాంక్షించారు.

గ్రామస్థాయి నుంచి విద్యా రంగం వరకు సమన్వయంతో ముందుకు సాగడం ద్వారా పాఠశాలలకు మెరుగైన వాతావరణాన్ని కల్పించవచ్చని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. నూతన కమిటీలు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించి విద్యార్థుల విద్యాభివృద్ధికి, పాఠశాలల పురోగతికి దోహదపడాలని వారు కోరారు.

## నగరంపల్లి పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్‌గా లక్ష్మీపతి




**పలాస, సెప్టెంబరు 29 (వార్త):** వజ్రపుకొత్తూరు మండలం నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు మంగళవారం నిర్వహించారు. పాఠశాల యాజమాన్య కమిటీలో మొత్తం 20 మంది సభ్యులు ఎన్నిక కాగా, చైర్మన్‌గా బమ్మిడి లక్ష్మీపతి, ఉప చైర్మన్‌గా బధకల యశోద ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్మన్, ఉప చైర్మన్‌తో పాటు కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం, పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తలగాన హేమారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

## పాతపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకుడికి డాక్టరేట్ ప్రదానం



**పాతపట్నం, సెప్టెంబరు 29 (వార్త):** పాతపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల భౌతికశాస్త్ర అధ్యాపకులు బండారు రవికుమార్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. భౌతికశాస్త్రంలోని గ్లాస్ సైన్సెస్ విభాగంలో గైడ్ డాక్టర్ ఎం శ్రీనివాసరెడ్డి మార్గదర్శకత్వంలో రవికుమార్ చేసిన విశేష పరిశోధనకు గాను ఈ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్ డి) డిగ్రీని విశ్వవిద్యాలయం ప్రధానం చేసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ టి హేమసుందరరావు, తోటి అధ్యాపకులు, కళాశాల సిబ్బంది ఆయనను సత్కరించి, అభినందనలు తెలియజేశారు. రవికుమార్ సాధించిన ఈ విజయం కళాశాలకు ఎంతో గర్వకారణమని ప్రిన్సిపాల్ కొనియాడారు.

## గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు సంఘీభావం

**- సచివాలయ ఉద్యోగులతో గ్రామస్వరాజ్యం -ఉద్యోగులపై దుష్ప్రచారం తగదు - అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం**

**- వైఎస్సార్‌సీపీ ఐటీ వింగ్ అధ్యక్షుడు బత్తిని లక్ష్మణ్**

**మందస, సెప్టెంబరు 29(వార్త):** గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు సంఘీభావం తెలియజేస్తున్నామని, సచివాలయ ఉద్యోగులతో గ్రామస్వరాజ్యం వచ్చిందని వైఎస్సార్‌సీపీ ఐటీ వింగ్ పలాస నియోజకవర్గం అధ్యక్షుడు బత్తిని లక్ష్మణ్ అన్నారు. మందస మండలంలోని హరిపురంలో ఆయన మాట్లాడుతూ సచివాయం ఉద్యోగులపై దుష్ప్రచారం తగదని, వీరిపై ప్రభుత్వం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోందన్నారు.




వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశ చరిత్రలో ఏ రాజకీయ నాయకులు చేయలేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల కల్పన ఎన్నడూ లేని విధమంగా గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఒకే ఒక్క నోటిఫికేషన్ వేసి ఒక లక్ష 35 వేల సచివాలయం ఉద్యోగాలు కల్పించి, వారి జీవితాల్లో వెలుగులు నింపిన జననేత జగన్ మోహన్ రెడ్డి సేవలని మర్చిపోవద్దని మనవి చేస్తున్నానన్నారు. రెండు లక్షల 65వేల మంది వాలంటీర్లను నియమించి పేద బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపడానికి ప్రభుత్వమే ఇంటి దగ్గరికి వెళ్లి పని చేయాలని నిర్ణయించుకొని, నిరుద్యోగు లుగా ఉన్న వలంటీర్ లకి నెలకు 5000 రూపాయలు గౌరవ వేతనంతో ప్రభుత్వాన్ని జగన్మోహనరెడ్డి నడిపించారన్నారు. 2019కు ముందు మన రాష్ట్రంలో లక్షల్లో ఉన్న మీలాంటి నిరుద్యోగలకి కేవలం 5 ఏళ్ల పాలనలో రెండు ఏళ్లు కరోనా కష్ట కాలంలో కూడా విద్యా వైద్యం రవాణా వ్యవస్థల్లో ఎన్ని ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించారో మీకు మీరే ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అంటే కేవలం ముఖ్యమంత్రి, మంత్రులు మాత్రమే కాదని, ప్రభుత్వం అంటేనే ప్రజలని, ప్రజలు చేత ప్రజలు కొరకు ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు చట్టాలు చేస్తే ఆ చట్టాలను పరిరక్షించడం కోసం నియమించిబడిన మీలాంటి సచివాలయం, పోలీస్ వ్యవస్థ, ఉపాధ్యాయ వ్యవస్థ, రెవిన్యూ వ్యవస్థల్లో పని చేసిన మీరే కదా ప్రభుత్వం.. అలాంటి ప్రభుత్వంలో పని చేసిన మీకు అన్యాయం జరిగినప్పుడు తప్పకుండ మీ హక్కులు కోసం పోరాటం చెయ్యడంలో మాలాంటి ప్రజలుకి ఏమి ఇబ్బంది ఉండదన్నారు. ప్రజలు కట్టిన పన్నులతో మీకు జీతభత్యం ఇవ్వడం జరుగుతుందని, మీకిచ్చిన జీతబత్యాలు ఏ ఒక్కరి సొత్తు కాదన్నారు. ఇది మన ప్రజలందరి సొత్తు కనుక మీకు రావాల్సిన హక్కులని ప్రజలు ముందు పెట్టడం మీకు మన రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కు అన్నారు. విజయవాడలో సచివాలయం ఉద్యోగులు చేపట్టిన న్యాయపరమైన డిమాండ్ల పరిష్కారం కోసం ధర్నా చేపడితే మిమ్మల్ని పోలీసుల ద్వారా అత్యంత ఇబ్బందికరంగా అడ్డుకోవడం అన్యాయమన్నారు. కొన్ని ఛానల్స్ ద్వారా నోరుపారేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, సచివాలయం ఉద్యోగులకి న్యాయం చెయ్యాలని బత్తిని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. లేనిచో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాలు మేరకు మీకు సంఘీభావం తెలపడానికి సిద్ధగా ఉన్నామని ఆయన గుర్తు చేశారు.

## సున్నాడలో ఘనంగా పోషణ వారోత్సవాలు



**పలాస, సెప్టెంబరు 29 (వార్త):** పలాస మండలం సున్నాడ గ్రామంలో పోషణ వారోత్సవాలు, పోషణ మాసోత్సవాలు, అంగన్‌వాడీ ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకం ప్రాజెక్టు అధికారి కే. పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బాలల ఆరోగ్యం, పౌష్టికాహారం, విద్య, మహిళా సాధికారత, బాల్య వివాహాల నివారణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా సేవలను అందిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది, సహాయకులను ఘనంగా సత్కరించారు. సున్నాడ అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు ఉమాదేవి, అల్లుకోల డిల్లమ్మ, మర్దరాజపురానికి చెందిన సంతోష్, రాజగోపాలపురానికి చెందిన పద్మ, లోద్దపద్రకు చెందిన ఉమ, మహదేవపురానికి చెందిన విజయలను సన్మానించారు. లబ్ధిదారురాలు దిలేశ్వరిని కూడా సత్కరించారు. పోషణతో పాటు బాల్య వివాహాల నివారణపై సీడీపీవో కే. పార్వతి అవగాహన కల్పించారు. చిన్న వయసులో వివాహాలు జరగడం వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్ అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వివరించారు. బాల్య వివాహాలను అరికట్టడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు సమిష్టిగా బాధ్యత వహించాలని సూచించారు. అంగన్‌వాడీ ఉత్సవాల్లో భాగంగా లబ్ధిదారులకు పౌష్టికాహారం ప్రాధాన్యతను వివరించారు. చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి సమతుల్య ఆహారం ఎంతో అవసరమని తెలిపారు. పిల్లలకు విద్య అందించడంలో తల్లిదండ్రుల పాత్ర, ప్రభుత్వ విద్యా వ్యవస్థ ద్వారా అందుతున్న అవకాశాలు, విద్యపై కుటుంబాలు చూపాల్సిన శ్రద్ధ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామస్థాయిలో పోషకాహార లోపాన్ని తగ్గించడం, చిన్నారుల్లో ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించడం, బాలికల విద్యను కొనసాగించడం, బాల్య వివాహాలను పూర్తిగా నివారించడం వంటి లక్ష్యాలతో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అవసరమని కార్యక్రమంలో పాల్గొన్న వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ యు లత, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.




## సాయి కాలనీ జెడ్పీ ఉన్నత పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం

**-పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులంతా ఏకతాటిపైకి రావడం అభినందనీయం**

**-మాజీ కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్**

**పలాస, సెప్టెంబరు 29 (వార్త):** కాశీబుగ్గ పరిధిలోని సాయి కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులంతా ఏకాభిప్రాయంతో నూతన కమిటీని ఎన్నుకోవడం అభినందనీయమని మాజీ కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ అన్నారు. ఈ ఎన్నికల్లో పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షురాలిగా పట్నాయక్ పద్మ, ఉపాధ్యక్షుడిగా చల్లా చిన్నారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు ఇతర కమిటీ సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎటువంటి వివాదాలకు, పోటీకి తావులేకుండా ఎన్నికల ప్రక్రియ పూర్తికావడం పాఠశాల అభివృద్ధిపై తల్లిదండ్రులకు ఉన్న ఆసక్తి, బాధ్యతాయుతమైన వైఖరికి నిదర్శనమని దువ్వాడ శ్రీకాంత్ చెప్పారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడం, విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం, పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణాన్ని ఏర్పాటు చేయడం వంటి అంశాల్లో నూతన కమిటీ కీలకంగా పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేస్తే పాఠశాల సర్వతోముఖాభివృద్ధికి మరింత దోహదపడుతుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా, సజావుగా నిర్వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, ఉపాధ్యాయ సిబ్బందిని దువ్వాడ శ్రీకాంత్ అభినందించారు. ఎన్నికల విజయవంతానికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షురాలు, ఉపాధ్యక్షుడు, సభ్యులు పాఠశాల అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని కోరారు. విద్యార్థుల విద్యా ప్రగతి, క్రమశిక్షణ, పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగాలని సూచించారు. సాయి కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా పూర్తయిన విషయాన్ని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషకు తెలియజేయడం ఆనందంగా ఉందని దువ్వాడ శ్రీకాంత్ తెలిపారు.

## పాతపట్నం గురుకులాన్ని సందర్శించిన జిల్లా సమన్వయ అధికారి యశోదలక్ష్మి



**పాతపట్నం, సెప్టెంబరు 29 (వార్త):** ప్రహరాజపాలెంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను మంగళవారం గురుకులాల జిల్లా సమన్వయ అధికారి వై యశోద లక్ష్మి సందర్శించారు. పాఠశాలలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎలక్షన్లో ఆమె పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల వసతి గృహాలు పూర్తి సురక్షితంగా ఉండేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి, నాణ్యమైన విద్యాబోధన అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాలను పరిశీలించి, అందరికీ పోషకాలతో కూడిన పౌష్టికాహారాన్ని అందించాలని స్పష్టం చేశారు. వంటగదిని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ బి భార్గవి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో ముమ్మర వాహన తనిఖీలు



**పాతపట్నం, సెప్టెంబరు 29 (వార్త):** ఆంధ్రా - ఒడిశా సరిహద్దు ప్రాంతమైన పాతపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని చెక్‌పోస్ట్ వద్ద సిఐ కె వెంకటరావు ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు మంగళవారం నిర్వహించారు. సరిహద్దు ప్రాంతాల గుండా అక్రమ రవాణా మరియు చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టే నిమిత్తం రాకపోకలు సాగించే వాహనాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ఎటువంటి నిషేధిత వస్తువుల అక్రమ రవాణా చేపట్టకూడదని సిఐ వెంకటరావు సూచించారు.

## రాజపురం మోడల్ స్కూల్ చైర్మన్‌గా తిరుపతి



**కవిటి, సెప్టెంబరు 29 (వార్త):** రాజపురం గ్రామంలో గల ఏపీ మోడల్ స్కూల్ పేరెంట్స్ కమిటీ ఎన్నికలలో బల్ల ఎర్ర గోవిందపుట్టుగ గ్రామానికి చెందిన బల్ల తిరుపతి చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వందలాది మంది విద్యార్థులతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహిస్తున్న ఏపీ మోడల్ స్కూల్ విద్యా పోటీ తత్వానికి మారుపేరుగా నిలుస్తుంది. ఈ పాఠశాలలో ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించినా ఎంతో క్రేజీగా ఉంటుంది. విద్యా కమిటీ చైర్మన్ పదవులకు ఎంతోమంది ఆశించినప్పటికీ చివరిలో అందరూ కలిసి తిరుపతిని ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా తిరుపతిని అనేకమంది విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది అభినందించారు.

## ఎస్ఎంసీ ఎన్నికలలో 99 ఏకగ్రీవం




**మెళియాపుట్టి, సెప్టెంబరు 29 (వార్త):** మెళియాపుట్టి మండలంలో పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికల ప్రక్రియలో 99 పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నిక ప్రక్రియ జరిగినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. మండల పరిధిలో మొత్తం 106 పాఠశాలల్లో ఎస్ఎంసీ ఎన్నికల ప్రక్రియ చేపట్టగా 103 పాఠశాలల్లో ఎన్నికలు సజావుగా పూర్తయ్యాయి. ఇందులో 99 పాఠశాలల్లో కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, నాలుగు పాఠశాలల్లో ఓటింగ్ పద్ధతిలో సభ్యులను ఎన్నుకున్నారు. అయితే మిగిలిన మూడు పాఠశాలల్లో మాత్రం స్థానికంగా నెలకొన్న వర్గాల మధ్య బేధభిప్రాయల కారణంగా ఎన్నికల ప్రక్రియ చేపట్టేందుకు అధికారులు కృషి చేశారు. మండలంలోని పెద్దలక్ష్మీపురం ప్రాథమిక పాఠశాల, కరజాడ ప్రాథమిక పాఠశాల, కరజాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఎస్ఎంసీ కమిటీల ఎంపిక విషయంలో వర్గాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో అక్కడ సంక్లిష్ట పరిస్థితి ఏర్పడింది. మండలంలో విద్య కమిటీ ఎన్నికల ప్రక్రియలో ఎక్కడ ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు సమన్వయంతో వ్యవహరించారు. ఎన్నికల ప్రక్రియలు ఎంఈఓ లు దేవేంద్రరావు పద్మలతో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఇతర మండల శాఖ అధికారులు పోలీసులు ఆయా గ్రామాలలో ఉన్న గ్రామ పెద్దలు, విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులున్నారు.

## మొక్కలు నాటిన మహిళలు

**సోంపేట, సెప్టెంబరు 29 (వార్త):** ఎర్రముక్కాం గ్రామ మహిళలు పర్యావరణం పట్ల అవగాహనతో మొక్కలు పెంపకానికి ప్రాధాన్యం ఇచ్చారు. గ్రామంలో స్మశానవాటిక వద్ద నీడ సౌకర్యం లేకపోవడాన్ని గమనించారు. వారి ఆలోచనకు సమస్య వచ్చిందే తడవుగా అక్కడ మొక్కలు నాటారు. గ్రామస్తులు వారిని అభినందించారు. కార్యక్రమంలో వివోఏ పుష్ప, వి ఓ శ్యామల,కోనేటి శోభన, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల ఎన్నికలు ప్రశాంతం

- 74 పాఠశాలల్లో ఏకగ్రీవం
- మూడు పాఠశాలల్లో జరిగిన ఎన్నికలు సజావుగా పూర్తి
- 77 పాఠశాలల్లో ప్రక్రియ పూర్తి



**సారవకోట, సెప్టెంబరు 29 (వార్త):** సారవకోట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల ఎన్నికల ప్రక్రియ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మండల పరిధిలో మొత్తం 77 ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ పాఠశాలలు ఉన్నట్లు ఎంఈఓలు మద్దు వెంకటరమణ, కోడి భూలక్ష్మి తెలిపారు. ఆయా పాఠశాలల్లో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలకు అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎంపిక కోసం తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ప్రక్రియ నిర్వహించినట్లు అధికారులు పేర్కొన్నారు. మొత్తం 77 పాఠశాలల్లో 74 చోట్ల ఎటువంటి పోటీ లేకపోవడంతో అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. మిగిలిన మూడు పాఠశాలల్లో అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎంపిక కోసం ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చిందని, ఈ ఎన్నికలు కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా పూర్తయ్యాయని ఎంఈఓలు వెల్లడించారు. పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పనలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు కీలకంగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పాఠశాలల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కమిటీల ఎంపికను పూర్తి చేశారు. మొత్తం ప్రక్రియ సజావుగా ముగియడంతో విద్యాశాఖ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## పోలాకిలో ప్రశాంతంగా ఎస్ఎంసీ ఎన్నికలు

- 95కు ఒకటి మినహా పూర్తయిన ఎన్నికల ప్రక్రియ
- కోరం లేక ఈదులవలస ఏపీ మోడల్ స్కూల్లో ఎన్నిక వాయిదా




**పోలాకి, సెప్టెంబరు 29 (వార్త):** పోలాకి మండలంలో పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలు మంగళవారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని 95 ప్రాథమిక, ప్రాథమికోన్నత, జడ్పీ పాఠశాలల్లో ఎన్నికల ప్రక్రియ నిర్వహించగా, ఈదులవలస ఏపీ మోడల్ స్కూల్లో మాత్రం అవసరమైన కోరం లేకపోవడంతో ఎన్నిక నిలిచిపోయింది. మిగిలిన పాఠశాలల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖాధికారి (ఎంఈవో) ఎస్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆయా పాఠశాలల్లో తల్లిదండ్రులు, విద్యార్థుల ప్రతినిధులు, సంబంధిత సభ్యుల భాగస్వామ్యంతో ఎస్ఎంసీ ఎన్నికలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టినట్లు సీఐ ఎం.శ్రీనివాసరావు, ఎస్సై జి.రంజిత్ తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఆయా ప్రాంతాల్లో పోలీసు సిబ్బందితో పర్యవేక్షణ చేపట్టినట్లు వెల్లడించారు. కోరం లేని కారణంగా ఈదులవలస ఏపీ మోడల్ స్కూల్లో ఎన్నికలు పూర్తి కాలేదని అధికారులు తెలిపారు. మిగిలిన 94 పాఠశాలల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తయినట్లు ఎంఈవో స్పష్టం చేశారు.

## విద్యార్థులతో భోజనం చేసిన కొరికాన

-పాఠశాలకు నాలుగు ఫ్యాన్లు అందజేత

**పలాస, సెప్టెంబరు 29 (వార్త):** పలాస ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని 36వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి కొరికాన శంకరరావు అన్నారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించిన శంకరరావు.. మెనూ అమలు, భోజనం నాణ్యత, వంటశాల పరిశుభ్రత, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి, భోజనం రుచి, నాణ్యతపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేసి అందించాలని సూచించారు. భోజన మెనూను క్రమం తప్పకుండా అమలు చేయడంతో పాటు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పాఠశాల సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మౌలిక వసతుల కొరత, విద్యార్థుల అవసరాలకు సంబంధించిన అంశాలను తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి అవసరమైన స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో కొరికాన శంకరరావు నాలుగు ఫ్యాన్లను పాఠశాలకు అందజేశారు. దీంతో తరగతి గదుల్లో విద్యార్థులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడనుందని పాఠశాల వర్గాలు సిబ్బంది తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం ద్వారా సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని, విద్యార్థుల ఆరోగ్యం, విద్యతో పాటు మౌలిక వసతులపై కూడా నిరంతర పర్యవేక్షణ అవసరమని ఈ పరిశీలన సందర్భంగా స్పష్టమైంది.



# విద్యార్థుల్లో పరిశీలనా దృష్టి, నాణ్యతపై అవగాహనే లక్ష్యం

-విజయవాడలో భారతీయ ప్రమాణాల సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి శిక్షణ

- శ్రీకాకుళం జిల్లా నుంచి ఎల్వీ చలం




**పలాస, సెప్టెంబరు 29 (వార్త):** భారతీయ ప్రమాణాల సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల ప్రమాణాల క్లబ్‌ల మార్గదర్శకులకు రాష్ట్రస్థాయి శిక్షణ కార్యక్రమం విజయవాడ ఆటోనగర్‌లోని భారతీయ ప్రమాణాల సంస్థ కార్యాలయంలో ఈ నెల 29, 30 తేదీల్లో నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణకు శ్రీకాకుళం జిల్లా నుంచి ఉపాధ్యాయుడు, జిల్లా వినియోగదారుల క్లబ్బుల ప్రధాన శిక్షకుడు, భారతీయ ప్రమాణాల సంస్థ మార్గదర్శకుడు ఎల్ వి చలం హాజరయ్యారు. విద్యార్థుల్లో నాణ్యతా ప్రమాణాలు, వినియోగదారుల హక్కులు, ప్రమాణాల గుర్తులు, నాణ్యమైన ఉత్పత్తుల ఎంపికపై అవగాహన పెంపొందించేందుకు పాఠశాల స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై శిక్షణలో ప్రధానంగా చర్చిస్తున్నట్లు ఎల్ వి చలం తెలిపారు. విద్యార్థులను కేవలం పాఠ్యాంశాలకే పరిమితం చేయకుండా, నిత్య జీవితంలో ప్రమాణాల ప్రాధాన్యతను గుర్తించేలా తీర్చిదిద్దడమే శిక్షణ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. శిక్షణలో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించే విధానం, ఉత్పత్తులపై ప్రమాణాల గుర్తులను పరిశీలించి వాటి ప్రాముఖ్యతను తెలుసుకునేలా చేయడం, అన్వేషణాత్మకంగా విషయాలను తెలుసుకునే కార్యక్రమాలు నిర్వహించడం, పరిశ్రమలను సందర్శింపజేసి నాణ్యతా ప్రమాణాలపై ప్రత్యక్ష అవగాహన కల్పించడం వంటి అంశాలపై మార్గదర్శకులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. పాఠశాల ప్రమాణాల క్లబ్‌ల ద్వారా విద్యార్థుల్లో పరిశీలనా దృష్టి, నాణ్యతపై అవగాహన, బాధ్యతాయుత వినియోగపు అలవాట్లు పెంపొందించవచ్చని ఎల్వీ చలం తెలిపారు. ఈ శిక్షణలో పొందిన అంశాలను పాఠశాల స్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, మరింత మంది విద్యార్థులకు ప్రమాణాలపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ ప్రమాణాల సంస్థ అధిపతి ప్రేమ సజని, శాస్త్రవేత్తలు కృష్ణవీర వర్మ, టి. అర్జున్ తదితరులు పాల్గొని మార్గదర్శకులకు శిక్షణ అందిస్తున్నారు.

## ప్రశాంతంగా పాఠశాల కమిటీ ఎన్నికలు



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 29 (వార్త):** ఇచ్ఛాపురం మండలంలో ప్రశాంతంగా పాఠశాల నిర్వహణ కమిటీ ఎన్నికలు జరిగాయి. మోడల్ ప్రైమరీ స్కూల్ ముత్యాలమ్మపేట స్కూల్ చైర్మన్ అభ్యర్థిగా లావేటి రామారావు. వైస్ చైర్ పర్సన్ అభ్యర్థిగా లిమ్మాయి అనుష. స్కూల్ కి డోనర్ లు గా సాలిన జగదీష్ యాదవ్, ముఖ్యఅతిథిగా 17వ వార్డు ఇంచార్జ్ జన్నెల సంతోష్ కుమార్. క్రో కస్టర్ మహమ్మద్ జిలాని. 17వ వార్డు అధ్యక్షుడు బుగత వినయ్ కుమార్. స్కూల్ హెచ్ఎం డబ్బురిధనలక్ష్మి, ఉపాధ్యాయులు టి శివ. జయలక్ష్మి . లిఖిత . హరిత పాల్గొన్నారు. కొలిగం,కీర్తిపురం, పాయితరి గ్రామ పంచాయతీలలో ఎన్నికలు నిర్వహించారు.కొలిగం హైస్కూల్ విద్య కమిటీ చైర్మన్ శ్రీకాంత్ మహంతి , వైస్ చైర్మన్ కే.లక్ష్మి,కొలిగం ఎంపీపీ స్కూల్ చైర్మన్ గా లెంక మురళికృష్ణ, వైస్ చైర్మన్ గా నందిని మండలో, కీర్తిపురం ఎంపీపీ స్కూల్ చైర్మన్‌గా శివరామ్ బ్రహ్మ వైస్ చైర్మన్ గా లక్ష్మీ మహారాణ,.పాయి తరి ఎంపీపీ స్కూల్ చైర్మన్ గా ఇండుగు కవిత వైస్ చైర్మన్ గా తెజేశ్వరి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ కార్యక్రమంలో ఇచ్చాపురం మండలం టీడీపీ అధ్యక్షులు లోపింటి పద్మనాభం, డైరెక్టర్ గిన్ని బాలరాజు, ప్రకాశ్ చంద్ర నాయక్ వలపల నిరంజన్ పూజారి సోమేష్ కూటమి అభ్యర్థులు పాల్గొన్నారు.

పంజా వీధి పురపాలక ఆదర్శ ప్రాథమిక పాఠశాల చైర్మెన్ గా బచ్చు దొరబాబు, వైస్ ఛైర్మన్ గా సంతోషినీ బెహరా ను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో లో ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు ఉపాధ్యాయులు ఆదినారాయణ రాణి దుర్గమ్మ శైలజ సౌజన్య సుశీల నాగమణి మరియు కో ఆప్టేడ్ సభ్యులు కాళ్ల శ్రీనివాసరావు తల్లిదండ్రులు పాల్గొన్నారు.బాలికొన్నత పాఠశాల ఛైర్ పర్సన్ గా రేయ్యి త్రివేణి, వైస్ ఛైర్ పర్సన్ గా పి. భారతి దేవి లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,సీనియర్ ఉపాధ్యాయులు పావని,తిప్పన జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డొంకురు లో ప్రధానోపాధ్యాయురాలు జి. హేమకుమారి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో రెండోసారి పాఠశాల కమిటీ చైర్మన్ గా కే. జానకి రావు, అలగే వైస్ చైర్మన్ గా. దున్న. జై శ్రీ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ కార్యక్రమం లో దున్న.లోకనాథం, దున్న. కూర్మారావు, బడే. రామారావు, సిహెచ్ .గురుమూర్తి, మరియు, ఉపాధ్యాయులు సిహెచ్ వెంకటరమణ, కమలాకర్ రావు, పద్మావతి, శ్రీహరి, శంకర్ రెడ్డి, కృష్ణారావు, నుక్కయ, సువర్ణ, శేషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## బొరిగివలస జడ్పీ పాఠశాలలో ఎస్ఎంసీ ఎన్నికలు



**నరసన్నపేట, సెప్టెంబరు 29 (వార్త):** నరసన్నపేట మండలం బొరిగివలస జడ్పీ పాఠశాలలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధి, పాఠశాల నిర్వహణకు సంబంధించి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి (ఎంఈవో) పేడాడ దాలినాయుడు పాఠశాలకు చేరుకుని తల్లిదండ్రులతో సమావేశమయ్యారు. పాఠశాల అభివృద్ధిలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరచడంతో పాటు పాఠశాలలో నిర్వహించే వివిధ కార్యక్రమాలకు సహకరించాలని సూచించారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం కోసం చేపట్టే కార్యక్రమాల్లో తల్లిదండ్రులు చురుగ్గా పాల్గొని వాటిని విజయవంతం చేయాలని ఎంఈవో కోరారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేసినప్పుడే విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించగలమని తెలిపారు. ఎన్నికల సందర్భంగా పాఠశాల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై కూడా చర్చించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మడపాం టోల్ ప్లాజా వద్ద అనుమతి లేని దుకాణాల తొలగింపు

- ప్రమాదాల నివారణకు జాతీయ రహదారి అధికారుల చర్యలు

**నరసన్నపేట, సెప్టెంబరు 29 (వార్త):** నరసన్నపేట మండలం మడపాం టోల్ ప్లాజా పరిసరాల్లో రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేసిన అనుమతి లేని దుకాణాలను తొలగించే ప్రక్రియను జాతీయ రహదారి అధికారులు చేపట్టారు. రహదారి పక్కన దుకాణాలు ఏర్పాటు చేయడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడటంతో పాటు పలుచోట్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ఈ చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఆపరేషన్ త్రిశూల్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం టోల్ ప్లాజా పరిసరాల్లో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన దుకాణాలను గుర్తించి తొలగింపు చర్యలు చేపట్టారు. రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకుని వాహనదారులకు, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ఆక్రమణలను తొలగిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. తొలగింపు ప్రక్రియలో భాగంగా దుకాణదారుల వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. రహదారి భద్రతకు సంబంధించిన చర్యలకు దుకాణదారులు సహకరించాలని, అధికారుల సూచనలను పాటించాలని కోరారు. ప్రమాదాల నివారణతో పాటు రహదారిపై సురక్షితమైన రాకపోకలకు వీలుగా చర్యలు కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.



## ముంపు పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

-యూరియా బూస్టర్ డోస్‌గా 15--20 కిలోలు చల్లుకోవాలి

- బసివలసలో పంటల పరిస్థితిపై రైతులకు పలు సూచనలు



**నరసన్నపేట, సెప్టెంబరు 29 (వార్త):** నరసన్నపేట మండలంలోని ఇటీవల ముంపునకు గురైన పలు గ్రామాల పంట పొలాలను వ్యవసాయ శాస్త్రవేత్తలు మంగళవారం పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారి (ఏవో) వై. సూర్యకుమారి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు అనూష, కిరణ్‌కుమార్ బసివలస గ్రామ పరిధిలోని పంట పొలాలను సందర్శించి పంటల పరిస్థితిని పరిశీలించారు. ముంపు కారణంగా పంటలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడుతున్నాయో రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం పొలాల్లో నిలిచిన నీరు ఖాళీ కావడంతో పంటలకు అవసరమైన పోషకాలు అందించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. పంట ఎదుగుదలకు తోడ్పడే విధంగా యూరియా బూస్టర్ డోస్‌లో భాగంగా ఎకరాకు 15 నుంచి 20 కిలోల యూరియాను చల్లుకోవాలని రైతులకు సూచించారు. ముంపు అనంతరం పంటలపై తెగుళ్లు, ఇతర సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున రైతులు పొలాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని శాస్త్రవేత్తలు సూచించారు. పంటలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు లేదా సమస్యలు గుర్తించినట్లయితే వెంటనే వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ముంపు పరిస్థితుల అనంతరం పంటలను కాపాడుకునేందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలు అందించిన సూచనలను రైతులు పాటించాలని ఏవో వై. సూర్యకుమారి సూచించారు.

## లింగాలపాడులో ఉచిత వైద్య శిబిరం

- 79 మందికి వైద్య పరీక్షలు, ఉచితంగా మందుల పంపిణీ
- సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన - అప్రమత్తంగా ఉండాలి



**నరసన్నపేట, సెప్టెంబరు 29 (వార్త):** నరసన్నపేట మండలం యారబాడు పంచాయతీ పరిధిలోని లింగాలపాడు గ్రామంలో ఉర్లాం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలో సీజనల్ వ్యాధుల ప్రభావం పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలకు వైద్య సేవలు అందించడంతో పాటు వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. శిబిరంలో గ్రామానికి చెందిన 79 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారిణి ఎం. శాలిని తెలిపారు. అవసరమైన వారికి వైద్య సలహాలు అందించడంతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. వాతావరణ మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నిల్వ నీరు లేకుండా చూసుకోవడం, వ్యాధుల లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించడం వంటి జాగ్రత్తలు పాటించాలని వైద్య సిబ్బంది సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు ఇటువంటి శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌వో గణపతిరావు, హెల్త్ సూపర్వైజర్ రమణమూర్తి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు పోలీసు హెల్ప్‌లైన్లపై అవగాహన

- సైబర్ మోసాలు, బాల్య వివాహాలపై ప్రత్యేక సూచనలు
- అత్యవసర పరిస్థితుల్లో హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవాలి

**నరసన్నపేట, సెప్టెంబరు 29 (వార్త):** నరసన్నపేటలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు వివిధ పోలీసు హెల్ప్‌లైన్ సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లను విద్యార్థులు తెలుసుకుని, అవసరమైన సమయంలో వాటిని సద్వినియోగం చేసుకోవాలని శక్తి టీం సభ్యులు ధనలక్ష్మి, ప్రభావతి సూచించారు. ఈ సందర్భంగా అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం కోసం 112, మహిళల సమస్యలు, వేధింపులు తదితర అంశాలపై 181 నంబర్లకు సమాచారం అందించవచ్చని తెలిపారు. అలాగే ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలకు గురైనప్పుడు ఆలస్యం చేయకుండా 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారాన్ని 1972 నంబర్‌కు, బాల్య వివాహాలకు సంబంధించిన విషయాలను 1098కు తెలియజేయాలని విద్యార్థులకు వివరించారు. సమస్యలను దాచిపెట్టకుండా, సంబంధిత హెల్ప్‌లైన్ ద్వారా అధికారులకు సమాచారం అందించడం ద్వారా సకాలంలో సహాయం పొందవచ్చని అవగాహన కల్పించారు. విద్యార్థులు హెల్ప్‌లైన్ నంబర్లను గుర్తుంచుకోవడంతో పాటు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా వాటి గురించి తెలియజేయాలని శక్తి టీం సభ్యులు కోరారు.






# నేడు కిల్లోయికాలనీలో కవితల పండగ

* కవి సోములయ్య ఉద్యోగ విరమణ * వనవాసి అక్షర కెరటాలు ఆవిష్కరణ
* హాజరవుతున్న ప్రజా సంఘాల నాయకులు, గిరిజన సంఘాల నేతలు, ఉపాధ్యాయులు

మందస, సెప్టెంబరు 29(వార్త):ప్రముఖ కవి, రచయిత, గిరిజన నాయకుడు, అభ్యుదయవాది, ఉపాధ్యాయుడు సవర సోములయ్య ఉద్యోగ విరమణ సభ ఈ నెల 30న నిర్వహిస్తున్నట్టు మేధావులు, ప్రజా సంఘాలు, గిరిజన నాయకులు తెలిపారు. మందస మండలంలోని కొంకడాపుట్టి పంచాయతీలో కిల్లోయికాలనీలోని జీటీడబ్ల్యుఏజీహెచ్ స్కూలులోని పే సెంటర్, స్కూల్ కాంప్లెక్స్ 30న బుధవారం ఉదయం 9.30గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. సోములయ్య ఉద్యోగ విరమణ, అభినందన సభ కలిపి జరుగుతాయన్నారు. క్రమశిక్షణే ధ్యేయంగా, ఉపాధ్యాయ వృత్తిని ఎటువంటి కళంకం లేకుండా బాధ్యతతో నెరవేర్చారన్నారు. అందరి మన్ననలు పొందుతూ 40సంవత్సరాల సర్వీసును నిబద్ధతతో పూర్తి చేశారన్నారు. కుటుంబం ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన సోములయ్య అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. సోములయ్య ఎస్జీటీగా ప్రభుత్వ టీడబ్ల్యు ప్రాథమిక పాఠశాల, కిల్లోయికాలనీలో ప్రస్తుతం పని చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ఉదయం 11.30గంటలకు సోములయ్య రచించిన వనవాసి అక్షర కెరటాలు అనే కవితా సంపుటి-పాటలు పుస్తకాన్ని కుల నిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిస్క కృష్ణయ్య ఆవిష్కరిస్తారని, పుస్తకాన్ని రచయిత మామిడి కోదండరావు సమీక్షిస్తారన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.



## పండుగ వేళ..
# అదృష్టం మీ ఇంట!

* కేవీ గోపాల్ అండ్ సన్స్ భారత్ పెట్రోల్ బంక్‌లో లక్కీడిప్‌కు శ్రీకారం * రూ.300 నుంచి రూ.1,000 వరకు పెట్రోల్, డీజిల్ కొనుగోళ్లపై కూపన్లు * టీవీ, వాషింగ్ మెషిన్, మైక్రోవేవ్ ఓవెన్, గ్రైండర్ తదితర బహుమతులు




పలాస, సెప్టెంబరు 29 (వార్త): విజయదశమి, దీపావళి పర్వదినాలను పురస్కరించుకుని కాశీబుగ్గలోని కేవీ గోపాల్ అండ్ సన్స్ భారత్ పెట్రోల్ బంక్‌లో ప్రత్యేక లక్కీడిప్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పెట్రోల్ బంక్ ప్రారంభమై ఏడాది పూర్తవుతున్న సందర్భంగా వినియోగదారులకు కృతజ్ఞతగా ఈ ప్రత్యేక అవకాశాన్ని కల్పిస్తున్నట్లు సంస్థ యజమాని, ప్రముఖ వ్యాపారవేత్త కొంచాడ గోపాలకృష్ణ తెలిపారు. లక్కీడిప్‌లో భాగంగా పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేసే వినియోగదారులకు కొనుగోలు మొత్తాన్ని బట్టి ప్రత్యేక కూపన్లు అందజేయనున్నట్లు వెల్లడించారు. పెట్రోల్ కొనుగోలు చేసే వినియోగదారులకు ప్రతి రూ.300 కొనుగోలుకు ఒక కూపన్, ఆటో వాహనాలకు రూ.500 విలువైన డీజిల్ కొనుగోలుపై ఒక కూపన్, కార్లకు రూ.1,000 విలువైన పెట్రోల్ లేదా డీజిల్ కొనుగోలుపై ఒక కూపన్ చొప్పున అందించనున్నట్లు వివరించారు.లక్కీడిప్‌లో ఎంపికైన విజేతలకు టీవీ, వాషింగ్ మెషిన్, మైక్రోవేవ్ ఓవెన్, గ్రైండర్ తదితర ఆకర్షణీయమైన బహుమతులను అందించనున్నట్లు తెలిపారు. విజేతల ఎంపికను వినియోగదారుల సమక్షంలో, పెద్దల పర్యవేక్షణలో పారదర్శకంగా నిర్వహించనున్నట్లు పెట్రోల్ బంక్ యజమాని కొంచాడ వినయ్ తెలిపారు. బిపిసిఎల్ ఆయిల్ మార్పుపై ఒక ఎస్‌ఎల్ మగ్గు ఉచితంగా అందించనున్నట్లు, నగదు చెల్లించి ఇంధనం కొనుగోలు చేసే వినియోగదారులకు ప్రత్యేక కూపన్ సదుపాయం కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ లక్కీడిప్ కార్యక్రమం అక్టోబరు 1 నుంచి నవంబరు 7వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఏడాది కాలంగా కేవీ గోపాల్ అండ్ సన్స్ భారత్ పెట్రోల్ బంక్‌పై వినియోగదారులు చూపుతున్న ఆదరాభిమానాలకు కృతజ్ఞతగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. కాశీబుగ్గతో పాటు పరిసర ప్రాంతాల వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పండుగ ఆనందాన్ని మరింత రెట్టింపు చేసుకోవాలని కోరారు.




# శ్రీ సవర సోమలయ్య మాస్టారు గారికి

(S.G.T. ప్రభుత్వ (TW) ప్రాథమిక పాఠశాల, కిల్లోయి కాలనీ)

## ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు




క్రమశిక్షణ ధ్యేయంగా ఉపాధ్యాయ వృత్తిని
ఎటువంటి కళంకం లేకుండా బాధ్యతతో
అందరి మన్ననలు పొంది,
40 సంవత్సరాలు సర్వీసును నిబద్ధతతో
పూర్తిచేసి విద్యార్థుల మరియు కుటుంబ ఉన్నతికి
అహర్నిశలు శ్రమించి
నేడు (తేది : 30-09-2026)
ఉద్యోగ విరమణ చేస్తున్న
మీకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
మీ భావి జీవితం నిండునూరేళ్ళు
అష్టైశ్వర్య ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని
మనసారా కోరుకుంటూ...
మీకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు



భార్య:
**శాంతమ్మ**

శుభాకాంక్షలతో.... కుమారులు :



యస్. నాగేంద్రబాబు
(Cybercrime Investigator
Top 1% on THM (Global))



యస్. దిలీప్ కుమార్
(Diploma in
Civil engineering)



యస్. ప్రదీప్
B.sc B.Ed in
Mathematics

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546